


టి జి ఫేం సిరీస్

(నిర్దిష్ట వర్గాలకు ఆర్థిక అవగాహన సందేశాలు)



# వయోవృద్ధులకు

# ఆర్థిక అక్షరాస్యత

ఆర్థిక సంఘటితము మరియు వికాస విభాగము
భారతీయ రిజర్వ్ బ్యాంక్

**సందేశం1**

పోంజి / దగాకోరు పథకాల గురించి జాగ్రత్త

**సందేశం 2**

బ్యాంకులు, బ్యాంకింగ్ ఆంబుడ్జ్‌మన్‌కు ఎలా ఫిర్యాదు చేయవలెనో తెలుసుకోండి

**సందేశం 3**

ఆస్థి ప్రణాళిక – విధానాలు

**సందేశం 4**


పింఛనుదారులైనందుకు, ఆనందపడండి

**సందేశం 5**

విశ్రాంత జీవనానికి, అనువయిన మదుపు ఉత్పత్తులు



## సందేశం 1: పోంజి / దగాకోరు పథకాలగురించి జాగ్రత్త



## వెంటనే ఫిర్యాదుచేసి, నియంత్రణ సంస్థలకు తోడ్పడండి

కుంభకోణాలపై ఫిర్యాదుచేయండి

పోంజి పథకాలపై ఫిర్యాదుచేయండి

నియంత్రిత సంస్థలగురించి RBI, SEBI, IRDA, NHBలనుండి మరింత సమాచారం తెలుసుకోండి

ఫిర్యాదులు నమోదుచేసి, వాటి స్థితి తెలుసుకోండి

ఫిర్యాదుచేసి దాని జాడ తెలుసుకోండి

सचेत
An SLCC initiative

www.sachet.rbi.org.in

వివిధ చట్టాల గురించి అవగాహన పెంచుకోండి

అనియంత్రిత పథకాలగురించి మరికొంత చదవండి

నియంత్రణ సంస్థలకు సహాయపడండి

## సందేశం 2: బ్యాంకులు, బ్యాంకింగ్ ఆంబుడ్స్‌మన్‌కు ఎలా ఫిర్యాదు చేయవలెనో తెలుసుకోండి

### ఫిర్యాదుల పరిష్కారం

**స్టెప్ 1**

ఇ-మెయిలు/ టోల్ ఫ్రీ నంబరు ద్వారా మీబ్యాంకుకు ఫిర్యాదు చెయ్యండి.

జవాబుకొరకు 30 రోజులు వేచి ఉండండి.

**స్టెప్ 2**

బ్యాంకు జవాబు ఇవ్వకపోయినా, లేక జవాబు మీకు సంతృప్తికరంగా లేకపోయినా, బ్యాంకింగ్ అంబుడ్స్మన సంప్రదించండి. వారి సంపర్క వివరాలు, అధికార పరిధి https://bankingombudsman.rbi.org.in నుండి పొందవచ్చు. ఆన్‌లైన్, ఇ-మెయిలు, పోస్ట్ ద్వారా ఫిర్యాదు చేయవచ్చు.

అంబుడ్స్మన, బ్యాంకుకు ఫిర్యాదుదారుకు మధ్య పరిష్కారానికి ప్రయత్నిస్తారు. పరస్పరం అంగీకారమయిన పరిష్కారం సాధ్యం కానట్లయితే, అంబుడ్స్మన వాస్తవాలు / సమర్పించిన పత్రాల ఆధారంగా తమ నిర్ణయాన్ని లేక తీర్పును ప్రకటిస్తారు.

**స్టెప్ 3**

అంబుడ్స్మన చూపిన పరిష్కారం సంతృప్తికరంగా లేనిచో, అపెలేట్ అథారిటీకి 30 రోజులలోగా (కొన్ని సందర్భాలలో), నివేదన సమర్పించవచ్చు. అపెలేట్ అథారిటీ – భారతీయ రిజర్వ్ బ్యాంక్ డిప్యూటీ గవర్నర్.

## సందేశం 3: ఆస్తి ప్రణాళిక – విధానాలు

వయోవృద్ధులు, ఆస్తిగురించిన ప్రణాళిక వేయుటకు అనేక మార్గాలు కలవు. వాటిలోప్రధానమైనది 'నామినేషన్. ' అయితే, వీలునామాతో (will), నామినేషన్ రద్దు అయిపోతుంది.

| | | |
|---|---|---|
| అన్ని ఆర్థిక ఉత్పత్తులకు, భద్రపరచిన వస్తువులు, సేఫ్ డిపాజిట్ వాల్టులకు వర్తిస్తుంది. | క్లెయిములు శీఘ్రంగా పరిష్కరించుటకు, కుటుంబ సభ్యులకు సహాయపడుతుంది. | నామినేషన్ నమోదు అయినదని రూఢి పరచుకోండి. అవసరమయినప్పుడు, నామినేషన్ మార్చవచ్చును. |


### ఆస్తి ప్రణాళిక – ఇతరమార్గాలు

- ట్రస్ట్
- పవర్ ఆఫ్ అటార్నీ
- కానుక (gift)
- పార్టిషన్

- వీలునామా (will)
- సక్సెషన్
- జీవిత బీమా

## సందేశం 4: పింఛనుదారులైనందుకు ఆనందపడండి

పెన్షన్‌కొరకు
వేరే ఖాతా
తెరవనవసరం
లేదు




పెన్షన్ ఖాతా
మరొక శాఖకు
లేదా బ్యాంకుకు
మార్చుకోవచ్చును

ప్రస్తుత ఖాతా,
పెన్షన్
పొందుటకు
వినియోగించవచ్చు

ప్రతి సంవత్సరము, నవంబర్
నెలలో మీ లైఫ్ సర్టిఫికేట్ సమర్పించి
దానికి స్వీకరణ పత్రం
(acknowledgement)
పొందవలెను. పెన్షనర్, తీవ్ర అస్వస్థత /
అశక్తత కారణంగా లైఫ్
సర్టిఫికేట్ పొందలేకపోయినట్లయితే,
బ్యాంకు అధికారి వారి
ఇంటికి / ఆసుపత్రికి వెళ్ళి లైఫ్
సర్టిఫికేట్ తీసుకొనవలెను.

ఆధార్, మొబైల్ నం.
వినియోగించి
www.jeevanpraman.gov.in
ద్వారా, డిజిటల్ లైఫ్
సర్టిఫికేట్ 'జీవన్‌ప్రమాణ్'
సమర్పించవచ్చు

## ఉమ్మడి ఖాతాలకు, గడువు ముందే డిపాజిట్ల ఉపసంహారణకు (withdrawal) సంబంధించిన సమాచారం

1. మీ భాగస్వామితో కలిసి ఉమ్మడి ఖాతా ఉంచుకొని, నామినేషన్ నమోదు చేసుకొనుట మంచిది. లేదా, 'ఇరువురు లేక జీవించి ఉన్నవారు' లేక 'మొదటివారు లేక జీవించి ఉన్నవారు' ఆదేశాలు ఇవ్వవచ్చు.

2. ఫిక్స్‌డ్ / కాలనియమ డిపాజిట్లు, అవసరమయితే నియమిత కాలానికి ముందే ఉపసంహరిచుటకు, డిపాజిట్ చేసే సమయంలో లేక డిపాజిట్ గడువుకాలంలోపు, బ్యాంకుకు అధికారమీయవలెను.

3. ఫిక్స్‌డ్ డిపాజిట్లు గడువు తీరిన తరువాత మీరు క్లెయిమ్ చెయ్యకపోతే, బ్యాంకు వారంత వారే, అదే గడువుకు, ప్రస్తుత వడ్డీరేట్లపై, దానిని నవీకరిస్తారు.

## వృద్ధులకు / వ్యాధిగ్రస్తులకు / అశక్తులకు సౌకర్యవంతంగా బ్యాంక్ వ్యవహారాలు

1. మీరు వృద్ధులు, వ్యాధిగ్రస్తులు, లేక దివ్యాంగులు అయినట్లయితే, మీ వేలి ముద్రతో నగదు విత్‌డ్రా చేయవచ్చు. ఈ వేలి ముద్రకు ఇద్దరు స్వతంత్ర సాక్షులచే (ఒకరు బాధ్యతగల బ్యాంక్ అధికారి అయి ఉండవలెను), గుర్తించబడవలెను.

2. మీరు వేలిముద్రకూడా వేయలేని / బ్యాంకుకు కూడా రాలేని స్థితిలో ఉన్నట్లయితే, మీరు చెక్ / విత్‌డ్రావల్ ఫారం పైన ఏదేని ఒక చిహ్నం పెట్టవచ్చు. ఈ చిహ్నాన్ని ఇద్దరు స్వతంత్ర సాక్షులచే (ఒకరు బాధ్యతగల బ్యాంకు అధికారి అయి ఉండవలెను), గుర్తంచబడవలెను.

3. పైవిధంగా జారీచేసిన చెక్ / విత్‌డ్రావల్ ఫారం ద్వారా సొమ్ము తీసుకొనే వ్యక్తి, ఇద్దరు స్వతంత్ర సాక్షులద్వారా గుర్తించబడవలెనని బ్యాంకు కోరవచ్చు. సొమ్ము తీసుకొనే వ్యక్తి బ్యాంకులో సంతకం చేయవలెను.

## సందేశం 5: విశ్రాంత జీవనానికి అనువైన మదుపు ఉత్పత్తులు

### వయోవృద్ధుల పొదుపు పథకం



వయోవృద్ధుల పొదుపు పథకం (Senior Citizen Savings Scheme, SCSS) 2004, విశ్రాంత వ్యక్తులకు శ్రేష్ఠమైన పథకం. దీనిపై ఆకర్షణీయమైన త్రైమాసిక వడ్డీ చెల్లించబడుతుంది. రాబడిపై ఆదాయపన్ను విధించబడుతుంది. ఒక వ్యక్తికి గరిష్ఠ పరిమితి రూ. 15 లక్షలు.

### ఫిక్స్‌డ్ డిపాజిట్లు



వార్షిక ఆదాయం రూ. 5 లక్షలకు తక్కువ ఉన్న వారు, 5% ఆదాయ పన్ను శ్రేణిలో ఉంటారుగనుక, ఇది మంచి మార్గం. వార్షిక ఆదాయం రూ. 5 లక్షలు దాటితే, వడ్డీపై 20% / 30% ఆదాయ పన్ను చెల్లించవలసి వస్తుంది.

### రివర్స్ మార్ట్‌గేజ్



తగినంత రిటైర్‌మెంట్ నిధి లేకపోయినా, సొంత ఇల్లుగలవారికి రివర్స్ మార్ట్‌గేజ్ అదనపు ఆదాయం కల్పిస్తుంది.

దీనివల్ల వచ్చే ఆదాయం మీద పన్ను లేదు. ఇది అదనపు లాభం.

### ఏన్యుయిటీ పథకాలు



ఏన్యుయిటీ పథకాలు, బీమా కంపెనీలు కల్పిస్తాయి. వీటిపై రాబడి స్థిరంగా ఉండడంవల్ల, పెట్టుబడిచేసే సమయం లోనే, ఆదాయం ఎంత వస్తుందో తెలుస్తుంది. పెట్టుబడి సొమ్ము తిరిగి చెల్లింపుకు అనేక పద్ధతులు ఉన్నాయి – 5, 10, 15 ఏళ్ళకు స్థిరమైన చెల్లింపుల్ను మదుపరి మరణం తరువాత పెట్టుబడి తిరిగి చెల్లించుట్ను భాగస్వామి జీవించి ఉన్నంతవరకు వార్షిక చెల్లింపు మొ. వి. పోస్ట్ ఆఫీసులు / బ్యాంకులు అందించే నెలవారీ ఆదాయ పథకాల (Monthly Income Schemes) నుండి వచ్చే ఆదాయంపై, ఆదాయ శ్రేణి ఆధారంగా, పన్ను విధించబడుతుంది.

## వయోవృద్ధులకు బ్యాంకింగ్ సౌకర్యం: రిజర్వ్ బ్యాంక్ ఇటీవల కల్పించిన సదుపాయాలు

| | |
|---|---|
| వయోవృద్ధులకు / దివ్యాంగులకు ప్రత్యేక కౌంటర్లు | వయోవృద్ధులకు, దివ్యాంగులకు (దృష్టిలోపం గలవారితో సహా) ప్రత్యేక కౌంటర్లు లేక వారికి ప్రాధాన్యమిచ్చే కౌంటర్లు కల్పించాలని బ్యాంకులకు తెలపడం జరిగింది. |
| లైఫ్ సర్టిఫికేట్ సమర్పించుట సులభతరం | పెన్షన్ చెల్లించే బ్యాంకులు, జీవన్ ప్రమాణ్ పథకం క్రింద, డిజిటల్ లైఫ్ సర్టిఫికేట్‌కు అదనంగా, భౌతిక రూపంలోకూడా లైఫ్ సర్టిఫికేట్ సమర్పించవచ్చును. పెన్షన్ జమ చేయుటలో ఆలస్యంలేకుండా, స్వీకరించిన బ్యాంకులు, దీనిని కోర్ బ్యాంకింగ్ సిస్టంలో (CBS), వెంటనే నమోదు చేయవలెను. |
| దానంతట అదే అకౌంట్ హోదా మార్పు | బ్యాంకులో నమోదయిన జన్మ దినం ఆధారంగా, కే వై సి నిబంధనలకు అనుసారంగా ఉన్న ఖాతాలు, వయోవృద్ధుల ఖాతాలుగా మార్చబడతాయి. |
| ఫారం15G/H సమర్పించుట, సులభతరం | ఫారం15G/H సమర్పించుట అవసరమయినచో, నిర్ణీత సమయంలోగా సమర్పించుటకు వీలుగా, (ప్రతి సంవత్సరం, ఏప్రిల్ నెలలో) వయోవృద్ధులకు, దివ్యాంగులకు ఈ ఫారం అందచేయవలెను |
| వాకిటిముందు బ్యాంకింగ్ | రశీదునిచ్చి, నగదు ఇతర సాధనాలు (instruments) స్వీకరించుట, ఖాతా నుండి నగదు చెల్లించుట, డిమాండ్ డ్రాఫ్టులు అందచేయుట, కె వై సి పత్రాలు / లైఫ్ సర్టిఫికేట్ తీసికొనుట వంటి ప్రాథమిక బ్యాంకింగ్ సౌకర్యాలు, ఇటువంటి ఖాతాదారులకు, వారి ప్రాగణములో/ఇంటి వద్దే కల్పించుటకు తీవ్రంగా ప్రయత్నించవలెనని, బ్యాంకులకు సూచన ఇవ్వడంజరిగింది. |

### ఫారం 15G మరియు 15H

మీ వయస్సు 60 ఏళ్ళు దాటి, PAN కలిగి ఉన్నవారయి, మీ వార్షిక ఆదాయంపై పన్ను లేనట్లయితే, మీరు ఫారం 15H సమర్పించవలెను. ఆదాయ పన్ను చట్టం, 1962 క్రింద బ్యాంకు TDS మినహాయించదు. ఫారం 15H సమర్పించినప్పుడు స్వీకరణపత్రం (acknowledgement) పొందవలెను. ఫారం 15H, 60 సంవత్సరాలు పైబడిన దేశపౌరులకు, ఫారం 15G, 60 ఏళ్ళ వయసు లోపు దేశ పౌరులకు. అయితే, ఫారం 15G నిబంధనల ప్రకారం, అన్ని వనరులనుండి మీ వార్షిక ఆదాయం, ఆదాయ పన్ను మినహాయింపుకు అర్హమైన గరిష్ఠ పరిమితికి, తక్కువ ఉండవలెను.

**మీ ఆదాయపన్ను రిటర్న్, ప్రతి సం. జులై 31 లోగా సమర్పించవలెనని గుర్తుంచుకోండి.**

రిటర్న్ సమర్పించుటకు మీకు సహాయం అవసరమైతే, రిటర్న్ తయారుచేయుటకు, ఆదాయ పన్ను శాఖచే అనుమతించబడిన వారి వివరాలు www.trpscheme.com ద్వారా పొందవచ్చు

మరిన్ని వివరాలకు, **www.incometaxindia.gov.in** దర్శించండి

## వ్యాపార వ్యవస్థాపకులకు ఆర్థిక అక్షరాస్యత

**భారతీయ రిజర్వ్ బ్యాంక్**

**నిర్దిష్ట వర్గాలకు ఆర్థిక అక్షరాస్యత పాఠ్యాంశాలు**

మీడియం-టర్మ్ పాత్ ఆన్ ఫైనాన్షియల్ లిటరసీపై ఏర్పాటు చేసిన కమిటీ (అధ్యక్షులు శ్రీ దీపక్ మొహంతి, ఎక్జిక్యూటివ్ డైరెక్టర్, భారతీయ రిజర్వ్ బ్యాంక్), విభిన్న వర్గాలవారి అవసరాలు వేరుగా ఉంటాయిగనుక, అందరికీ ఒకే పాఠ్యాంశాలు సరిపోవని, అందువల్ల విషయాన్ని వారివారి అవసరాలకు అనుగుణంగా రూపొందించాలని సిఫారసు చేసింది.

ఆర్థిక సంఘటితము మరియు వికాస విభాగం, భారతీయ రిజర్వ్ బ్యాంక్, ఐదు నిర్దిష్ట వర్గాలకొరకు – వ్యవసాయదారులు, చిన్న వ్యాపారవేత్తలు, పాఠశాల విద్యార్థులు, స్వయం సహాయక సంఘాలు (SHGs), మరియు వయోవృద్ధుల కొరకు విభిన్న పాఠ్యాంశాలను రూపొందించినది. ఈ పుస్తకం వాటిలో ఒకటి.

### పూచీ నిరాకరణ (Disclaimer)

ఈ పుస్తకంలో విషయాలు ఆర్థిక అక్షరాస్యత పొందుటకు, బోధించుటకు ఉద్దేశించబడ్డాయి. ఏ ప్రత్యేకమైన ఆర్థిక ఉత్పత్తులు / సేవలగురించి పాఠకుల నిర్ణయాలను ప్రభావితం చేయడం దీని ఉద్దేశం కాదు.

### కాపీ రైట్ (Copyright)

మొదటి ముద్రణ -- ఏప్రిల్ 2018

మూలం తెలుపుతూ, ప్రతికృతి చేయుట అనుమతించబడినది.

### రచన మరియు ప్రచురణ (Written and Published by)

ఆర్థిక సంఘటితము మరియు వికాస విభాగము

భారతీయ రిజర్వ్ బ్యాంక్

10 వ అంతస్తు, కేంద్రీయ కార్యాలయ భవనము

షహీద్ భగత్ సింగ్ మార్గ్, ఫోర్ట్

ముంబై

### కృతజ్ఞతలు (Acknowledgements)

రూపకల్పన: కౌశిక్ రామచంద్రన్

ఆర్థిక సంఘటితము మరియు వికాస విభాగము

**భారతీయ రిజర్వ్ బ్యాంక్**

10 వ అంతస్తు, కేంద్రీయ కార్యాలయ భవనము

ముంబై 400001, ఇండియా